## 22. తషహ్హుద్

٥٢- «التَّحِيَّاتُ لِلهِ، والصَّلَوَاتُ، وَالطَّيِّبَاتُ، السَّلاَمُ عَلَيْكَ أَيُّهَا النَّبِيُّ وَرَحْمَةُ اللهِ وَبَرَكَاتُهُ، السَّلاَمُ عَلَيْنَا وَعَلى عِبَادِ اللهِ الصَّالِحِينَ. أَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ».

**52.** అత్తహియాతు లిల్లాహి వస్సల వాతు వత్తయ్యి బాతు అస్సలాము అలైక అయ్యుహన్ నబియ్యు వ రహ్మతుల్లాహి వ బరకాతుహు అస్సలాము అలైనా వఅలా ఇబాదిల్లాహిస్ సాలిహీన అష్హదు అన్

**లా ఇలాహ ఇల్లల్లాహు వ అష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు.**[1]

సకల శరీర సంబంధమైన, ధన సంబంధమైన మరియు నోటి సంబంధమైన ఆరాధనలు అల్లాహ్‌కు మాత్రమే. ఓ ప్రవక్తా! అల్లాహ్ యొక్క శాంతి, కారుణ్యాలు మరియు శుభాలు నీపై కురియుగాక! అలాగే మా పైనా మరియు సద్వర్తనులైన అల్లాహ్ దాసుల పైనా కురియుగాక. అల్లాహ్ తప్ప నిజమైన ఆరాధ్యుడు ఎవడూ లేడని నేను సాక్ష్యమిస్తున్నాను ముహమ్మద్ (స) అల్లాహ్ దాసుడు మరియు సందేశహరుడు అని నేను సాక్ష్యమిస్తున్నాను (బుఖారీ, ముస్లిం).

1. అల్ బుఖారీ అల్ ఫతహ్ 2/311 మరియు ముస్లిం 1/301.